క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



పెనమలూరు: గోసాల గ్రామంలోని 1,2 సచివలయాలలో పని చేస్తున్న వలంటీర్లు తమ ఉద్యోలకు శుక్రవారం రాజీనామా చేశారు. రెండు సచివాలయాలలో పని చేస్తున్న 16 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ కుమార్‌బాబుకు పంపారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత తమకు వలంటీర్ల పోస్టులు ఇచ్చారన్నారు. సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో తాము చిత్తశుద్ధితో పని చేశామన్నారు. అయితే చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ తమపై లేనిపోని ఆరోపణలు చేసి తమను మనస్థాపానికి గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్‌కు వారు ఫిర్యాదు చేసి విధులకు దూరంగా ఉంచారన్నారు. ఈ పరిస్థితులో ఉద్యోగానికి రాజీనామా చేసి జగనన్న తిరిగి సీఎం అవ్వటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంగెపు శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పోలవరపురవి పాల్గొన్నారు.

93 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ



గన్నవరం రూరల్: ప్రపంచానికి ఆదర్శనీయుడు పాల్ పి.హరీస్ అని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు జాస్తి విజయభూషణకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిన అవుటపల్లి పుణ్యాచారిటీస్ వృద్ధాశ్రమం ఆవరణలో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు పాల్ పి.హరీస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. 93 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు అమలుకు బీజం వేసి స్ఫూర్తిగా నిలిచారని, ఆయన నిత్య మార్గ దర్శకులని కొనియాడారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిగంట సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయంటే ఆయన చూపించిన మార్గమని చెప్పారు. కార్యదర్శి నర్రా సీతారామారావు, రొటేరియన్‌లు గన్నె వెంకట్రావు, టీఎస్‌ఆర్కే ప్రసాద్, జి.రవిబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం



గన్నవరం రూరల్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని సూరంపల్లి సీపెట్ (సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) జాయింట్ డైరెక్టర్ అండ్ హెడ్ సీహెచ్ శేఖర్ చెప్పారు. శుక్రవారం స్థానిక సీపెట్‌లో విద్యార్థులకు 2024 స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు, విద్యార్థులకు 100 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, షార్ట్ పుట్, టెన్నికాయిట్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడల్లో పాల్గొన్న వారిని అభినందించారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తులపై కేసు

పెనమలూరు: కానూరులో మహిళను వేధిస్తున్న పలువురు వ్యక్తులపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెమలూరు సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. కానూరు కృష్ణనగర్‌లోని ఎస్ఎస్ రెసిడెన్సీలో పొన్నం పావని కుటుంబ సభ్యులతో ఉంటోంది. అయితే అపార్టుమెంట్ పార్కింగ్‌లో ఉన్న ఆమె కారుపై యాసిడ్ పోశారు. దీంతో కారు రంగుమారిపోయి నష్టం కలిగింది. అదే అపార్టుమెంట్‌లో ఉంటున్న ఆంజనేయులు, అర్జున్ గత కొంతకాలంగా పావని కారు పార్కింగ్‌కు కావాలని వాహనాలు అడ్డుగా పెట్టి ఆమెను వేధిస్తున్నారు. దీంతో బాధితురాలు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

గన్నవరం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి వైఎస్సార్ సీపీ నేతలు అండగా నిలిచారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దళిత మత్స్య సొసైటీ డైరెక్టర్ నల్లమోతు ఆశీర్వాదం కుమారుడు రవి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిని వైఎస్సార్‌సీపీ నేతలు తిరివీధి గాంధీ, మత్స్యకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ పరామర్శించారు. ఆతనికి వైద్య సహాయం నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. రవి పూర్తిగా కొలుకునేందుకు తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం

పార్టీ శ్రేణులకు మంత్రి జోగి రమేష్ పిలుపు



ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి జగనన్నకు కానుకగా ఇవ్వాలని, పార్టీ శ్రేణులు సమష్టిగా పని చేసి ఘన విజయం సాధించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. గంగూరులోని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో జగనన్న గెలిచిన తరువాత ఇక చంద్రబాబునాయుడు రాజకీయాల్లో కనబడడని అన్నారు. వృద్ధాప్యంతో చంద్రబాబు ఇంటికి వెళతాడని, పవన్‌కల్యాణ్ అడ్రస్ ఏపీలో ఉండదని చెప్పారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సీఎంలు కావాలని పోటీ చేయటం లేదని కేవలం ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి రావాలి చూస్తున్నరని అన్నారు. ఇప్పటికే 20 సర్వే సంస్థలు జగనన్నకే అధికారం అని వెల్లడించాయని, తాజాగా జాతీయ మీడియా సంస్థలు కూడా జగనన్నకు 140 సీట్లకు పైగా మెజారటీ వస్తుందని ప్రకటించాయన్నారు. అత్యధిక మెజారటీతో గెలిచే స్థానాల్లో పెనమలూరు ఉందని, జిల్లాలో ఎక్కడా లేని విధంగా పెనమలూరులో భారీ మెజారటీ సాధించాలని అన్నారు. తాను ప్రజలతోనే ఉండి 24 గంటలు ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. పోలీంగ్ బూత్‌లో మెజారటీ సాధించిన నేతలకు భవిష్యత్తులో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఓటర్ల జాబితాను క్షున్నంగా పరిశీలించి పోలింగ్ రోజు ఓట్లు వేయించాలని సూచించారు.

24న నామినేషన్

తాను ఈ నెల 24వ తేదీన నామినేషన్ వేస్తానని మంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రతీ ఇంటికి ఆహ్వానపత్రిక పంపుతానని, నామినేషన్‌కు అందరు తరలివచ్చి విజయదుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు ప్రతీ ఇంటిక వెళ్లి నామినేషన్‌కు ప్రతి ఒక్కరినీ కటుంబ సభ్యులుగా ఆహ్వానించాలని కోరారు. ఈ సమావేశంలో కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దేవభక్తుని చక్రవర్తి, పెనమలూరు పరిశీలకుడు రామసుధీర్, కంకిపాడు జెడ్పీటీసీ సభ్యుడు బాకీబాబు, తాడిగడప మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, ఉయ్యూరు ఎంపీపీ చీలికల్పన, సర్పంచి కాకర్ల వెంకటరత్నం, నేతలు దేవభక్తుని సుబ్బారావు, ఈడే చాముండేశ్వరి, పి.రాఘవరావు, బిందు మాధవి రాచూరి చిరంజీవి, దేవినేని స్మిత, చాంద్ బాషా, రహీం, జంపాన కొండలరావు, ఆబూకలాం, దేవినేని గౌతం, సిద్దిఖ్, పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే..

కంకిపాడు: సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. కంకిపాడు ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. తొలుత లాకుగూడెం వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ అన్ని వర్గాలకూ సంక్షేమ పాలన చేరువ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. టీడీపీ దయాదాక్షిణ్యాలపైన ఆధారపడేలా చేశారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలు తలెత్తుకుని జీవించేలా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ప్రతిపక్ష కూటమి ఓర్వలేకపోతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లూ వైఎస్సార్ సీపీకి వేసి విజయాన్ని అందించాలని కోరారు. సర్పంచ్ బాకీ రమణ, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, ఎంపీటీసీలు కోనా కిషోర్, తోకల ఉమాదేవి, ఉమెన్‌ఫైనాన్స్, కమ్మ కార్పొరేషన్, టిడ్కో డైరెక్టర్లు నందిపాటి బిందుమాధవి, రామినేని రమాదేవి, పి.రాఘవరావు, సర్పంచ్‌లు పిన్నబోయిన శ్రీనివాసరావు, సీహెచ్ ఆదర్శకుమార్, మేరుగు విజయ చంద్రశేఖర్, బాయిరెడ్డి నాగరాజు, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, నాయకులు తంబాబత్తుల ఓంకారం, కంకిపాటి రమేష్, చిట్టూరి కోటయ్యబాబు, బాకీ రాజు, మరియబాబు, చంటి, సుబ్బారావు, తాడేపల్లి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగనన్నను మరోసారి ఆదరించండి



నున్నలో ఓటర్లకు నమస్కరించి ఓట్లు అభ్యర్థిస్తున్న వల్లభనేని వంశీమోహన్

నున్న(విజయవాడరూరల్): అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ విజ్ఞప్తి చేశారు. బోడపాడులో అంబేడ్కర్ విగ్రహానికి వంశీమోహన్ పూలమాల వేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రత్యేక వాహనంపై ఎన్నికల ప్రచారం బోడపాడు, సుగాలీకాలనీ, రిజిస్ట్రార్ ఆఫీస్ బజారు, నున్న మెయి న్ సెంటర్, శాలివాహన బజారు. గౌడబజారు, కోటకట్ట సెంటర్ ,దోబీకాలనీ, రంగాబొమ్మ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఓటర్లకు నమస్కరిస్తూ ఫ్యానుగుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మీ ఆశీస్సులే నాకు ధైర్యం, నా ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అనే కరపత్రాలను పంపిణీ చేశారు. భవిష్యత్‌లో మరింత సేవ చేస్తానని, మరొక్కసారి మీ ఆశీస్సులు అందించాలని కోరారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

శాలివాహన బజారులో దివ్యాంగురాలైన యినగంటి ధనలక్ష్మి ప్రభుత్వం ప్రతి నెలా పెన్షన్ అందిస్తుందని, నా ఓటు ఫ్యాను గుర్తుకే వేస్తానని వంశీమోహన్‌తో సంతోషం వెలిబుచ్చింది. ఎన్నికల ప్రచారంలో పలువురు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. విజయవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మాకోటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం రంగారావు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, గ్రామ సర్పంచి కాటూరి సరళ, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొంతు సరోజిని, పెండెం గిరిజా కుమారి, పత్తిపాటి రవీంద్ర, పలువురు మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తగరం రవీంద్ర, కన్వీన ర్లు, గృహసారధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం

రామవరప్పాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పలువురు మహిళలు మంగళ హారతులిచ్చారు. వంశీ మోహన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. వంశీమోహన్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఎవరైతే విమర్శిస్తున్నారో వారికి కూడా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమాన్ని అడ్డుకుంటూ చంద్రబాబు రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, కోనేరు సుబ్బారావు, జెడ్పీటీసీ సువర్ణరాజు, గ్రామ సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, రంగారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కన్వీనర్లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బందరు రోడ్డుపై ట్రాఫిక్ జామ్

తీవ్ర ఇబ్బందులు పడిన ప్రయాణికులు



పోరంకిలో జాతీయ రహదారి బందరు రోడ్డుపై అడ్డుగా నిలిపిన వాహనలు

పెనమలూరు: విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదారి బందరు రోడ్డుపై టీడీపీ శ్రేణులు వీరంగం వేస్తూ వాహనాలు రోడ్డుకు అడ్డుగా ఉంచటంతో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. టీడీపీ అభ్యర్థిగా బోడె ప్రసాద్ నామినేషన్ వేయటానికి శుక్రవారం పోరంకి నుంచి పెనమలూరు వరకు పాదయాత్రగా వెళ్లాడు. అయితే పార్టీ శ్రేణులు వాహనాలతో రోడ్డుపై వీరంగం వేస్తూ ట్రాఫిక్ వెళ్లనీయకుండా రోడ్డుకు అడ్డుగా వాహనాలు ఉంచారు. దాదాపు గంట సమయం బందరు రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో పిల్లా పాపలతో బస్సుల్లో, కారుల్లో ఉన్న వారు ఎండ వేడికి అల్లాడి పోయారు. దాదాపు 41 డిగ్రీల ఎండ సమయంలో రోడ్డుపై ఒక్క వాహనాన్ని కూడా వెళ్లనీయక పోవటంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. టీడీపీ శ్రేణులు చేస్తున్న చేష్టలకు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాపనార్థాలు పెట్టారు. బందరు రోడ్డుపై ట్రాఫిక్ నిలిపి వేసినా ఎన్నికల అధికారులు, పోలీసులు స్పందించలేదు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎట్టకేలకు రోడ్డు అనుసంధానం

ప్రొద్దుటూరు వద్ద జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి



ప్రొద్దుటూరు అడ్డరోడ్డు వద్ద నిర్మాణం పూర్తయిన జాతీయ రహదారి విస్తరణ

కంకిపాడు: జాతీయ రహదారి విస్తరణ పెండింగ్ పనులు ఒక్కొక్కటిగా పూర్తవుతున్నాయి. ఎంతో కాలంగా నెలకొన్న సమస్యకు పరిష్కారం చేకూరుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనులు పెండింగ్ పడ్డ సంగతి తెలిసిందే. భూ సేకరణ విషయంలో తలెత్తిన అంశాలతో కోర్టు వివాదాలు నెలకొనటంతో పనులు అసంపూర్తిగా మిగిలాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించి అవరోధాలను అధిగమించేలా చర్యలు తీసుకుంది. నేషనల్ హైవే అథారిటీ పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు రూ. 30 కోట్లు నిధులు కేటాయించింది. వీటితో ప్రొద్దుటూరు-కొణతనపాడు వద్ద రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించారు. పోరంకి చేపలకుండీ వద్ద రోడ్డు విస్తరణ పూర్తి చేశారు. గండిగుంట బైపాస్ వద్ద సర్వీసు రోడ్డు పనులు, డ్రెయినేజీ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

అప్రోచ్ నిర్మాణంతో తీరిన సమస్య..

ప్రొద్దుటూరు అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారి నుంచి ఆ గ్రామానికి వెళ్లే అప్రోచ్ రోడ్డు నిర్మాణం పెండింగ్‌లో ఉంది. దీని కారణంగా సుమారు 50 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. ప్రస్తుతం చేపట్టిన పనుల్లో విస్తరణ జరగాల్సి ఉన్న రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. దీంతో పాటుగా జాతీయ రహదారి నుంచి ప్రొద్దుటూరు గ్రామానికి వెళ్లే రోడ్డుకు అప్రోచ్ (అనుసంధానం) రహదారి కూడా నిర్మించారు. ఈ చర్యలతో రాకపోకలు సజావుగా సాగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ వైఎస్ జగన్‌కే పట్టం కట్టాలి

సినీ నటుడు ఆలీ సోదరి ఆశా బేగం



వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు ఆలీ సోదరి ఆశా బేగం

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని సినీ నటుడు ఆలీ సోదరి, ఆ పార్టీ నాయరాలు ఆశా బేగం కోరారు. స్థానిక హనుమాన్ నగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆమె ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్లు, గ్రామ సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే ఇంటికి వచ్చి వలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేశారని ఆశా బేగం చెప్పారు. మన బడి నాడు-నేడు ద్వారా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత సీఎంకే దక్కుతుందని చెప్పారు. ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధన, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, డిజిటల్ క్లాస్‌రూంలు, ఆధునిక ట్యాబ్‌లు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు పేద విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని ఆశా బేగం తెలిపారు. సొంతిల్లు లేని నిరుపేదల కోసం కొత్త ఊళ్లు నిర్మిస్తున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారులు అండగా ఉండాలని కోరారు. గన్నవరం ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీ, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను గెలుపించుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, సర్పంచ్ సరిపల్లి కమలా భాయి, వార్డు సభ్యురాలు పంజగల జ్యోతి, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్‌మూర్తి పాల్గొన్నారు. బాపులపాడు మండలం కె.సీతారామపురంలో జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడకల వీర్రాజు, సర్పంచ్ చెన్నుబోయిన వెంకట మహాలక్ష్మి, చెన్నుబోయిన వెంకటేశ్వరమ్మ, చెన్నుబోయిన శివయ్య ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

టీడీపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

పెనమలూరు: పెనమలూరు టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి బోడెప్రసాద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పోరంకి నుంచి ఊరేగింపుగా వచ్చి పెనమలూరులోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రాజుకు రెండు సెట్ల మినేషన్ పత్రాలు సమర్పించారు. బోడెప్రసాద్ భార్య హేమాచౌదరి కూడా రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, పలువురు పాల్గొన్నారు.

పేరంటాళ్లమ్మ తిరునాళ్ల ప్రారంభం



నున్న (విజయవాడరూరల్): నున్న గ్రామ పేరంటాళ్లమ్మ తిరునాళ్ల శుక్రవారం సంప్రదాయ బద్ధంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ యర్కారెడ్డి నరసింహారెడ్డి, కమిటీ ప్రతినిధులు దేవతామూర్తులైన గోపిరెడ్డి-పార్వతమ్మ, చింతయ్య-వీరమ్మ, రామిరెడ్డి-నాగమ్మలను మేళతాళలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం దేవతామూర్తులను పేరంటాళ్లమ్మ ఆలయంలోనికి తీసుకెళ్లారు. తిరునాళ్ళ సందర్భంగా ఆలయం వద్ద రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకారం చేశారు.

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

పెనమలూరు: పోరంకిలో మహిళలకు చెందిన అపార్టుమెంట్ ధ్వంసం చేశారని ఫిర్యాదు అందటంతో పోలీసులు పలువురు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం పోరంకిలో ఆనందనిలయం అపార్టుమెంట్‌లో వీరమాచినేని సునీత నాల్గవ ఫ్లోర్‌లో నివశిస్తోంది. ఆమె ఫ్లాట్‌పై వాటర్ ట్యాంకు ఉంది. అయితే వాటర్ ట్యాంకు శిథిలమవటంతో గత జనవరి నెలలో ఎటువంటి అనుమతులు లేకుండా రాజు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాత వాటర్ ట్యాంకు పగులకొట్టి దాని స్థానంలో పాత వాటర్ ట్యాంకు కంటె నాలుగు రెట్లు పెద్దగా కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టారు. ట్యాంకు నిర్మించే సమయంలో సునీత ఉంటున్న ఫ్లాటు శ్లాబ్ ధ్వంసం చేశారు. అప్పటి నుంచి సునీత ఫ్లాట్‌లో ఉండటలేదు. తనకు జరిగిన నష్టాన్ని సునీత నిలదీయగా ఆమెను బెదిరించారు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశామని తెలిపారు.

నేడు సిద్ధం సమావేశాలు

కంకిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 20వ తేదీ శనివారం సిద్ధం సమావేశాలు నిర్వహించనున్నట్లు ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఉదయం 10 గంటలకు ఉప్పలూరు, సాయంత్రం నాలుగు గంటలకు ప్రొద్దుటూరు గ్రామంలోనూ జగనన్నకు మద్దతుగా జోగన్న గెలుపు కోసం సిద్ధం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమావేశాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

హనుమాన్‌జంక్షన్ రూరల్: వైఎస్సార్ సీపీ బాపులపాడు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక నిఘా



ఆర్‌ఓ కార్యాలయాన్ని సందర్శిస్తున్న వికాస్ చంద్రకరోల్

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చులపై ప్రత్యేక నిఘా ఉంటుందని నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వికాస్ చంద్రకరోల్ పేర్కొన్నారు. నియోజకవర్గ ఎన్నికల ఖర్చు పరిశీలకులుగా నియమితులైన ఆయన తొలిసారిగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆఫీస్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాల నమోదు, ప్రత్యేక బృందాల ఏర్పాటుపై ఆర్‌ఓ, జేసీ గీతాంజలిశర్మతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎన్నికల ఖర్చు విషయంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల ఖర్చులకు ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా 87126 93652 నంబర్‌కు తెలియజేయాలని తెలిపారు. ఏఆర్‌ఓ, తహసీల్దారు పవన్‌కుమార్, డీటీ అరుణ్‌కుమార్, ఎన్నికల డీటీ గోపాల్‌రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సీఎం కృషి



యనమలకుదురులో ప్రచారం చేస్తున్న జోగి రాజీవ్



మంత్రి జోగి కుమార్తె రేష్మ ప్రియాంకకు హారతులు పడుతున్న మద్దూరు గ్రామస్తులు

పెనమలూరు: జగనన్న పాలనలో పేదలందరికీ సంక్షేమం అందిందని మంత్రి తనయుడు జోగి రాజీవ్ అన్నారు. యనమలకుదురులోని 13వ వార్డులో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ పాలనలో యనమలకుదురులో కేవలం 4 వేల తెల్ల కార్డులు ఉండేవన్నారు. జగన్న వచ్చిన తరువాత 10,600 కార్డులు ఇచ్చారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తే పేదల జీవితాలు బాగుపడతాయన్నారు. నేతలు కోసూరి నరేష్‌కుమార్, ఇమ్రాన్, కరీం, దసమంతరావు, సలీం, లంకా కోటేశ్వరరావు, అనీల్‌రెడ్డి, రాంబాబు, స్థానికులు పాల్గొన్నారు.

రేష్మ ఇంటింటి ప్రచారం

కంకిపాడు: ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ కుమార్తె రేష్మ ప్రియాంక కోరారు. మండలంలోని మద్దూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పాలన వివరించి, ఆయా కుటుంబాలకు చేకూరిన మంచిని వివరించారు. రేష్మ ప్రియాంక మాట్లాడుతూ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందన్నారు. ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని, వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. సర్పంచ్ చిప్పల రామదాసు, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, ఎంపీటీసీలు వడుగు శ్రీనివాసరావు, తోకల ఉమాదేవి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన



హనుమాన్‌జంక్షన్ రూరల్: అగ్నిప్రమాదాల నియంత్రణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని హనుమాన్‌జంక్షన్ అగ్నిమాపక కేంద్రం అధికారి జీఆర్ మోహనరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం హనుమాన్‌జంక్షన్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో వసంతవాడలోని జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనూ, మడిచర్ల గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన నియంత్రణ చర్యలను, మంటలను అదుపు చేసే పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శనల ద్వారా వివరించారు.

వ్యక్తికి జరిమానా

ఉంగుటూరు: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి గన్నవరం 12వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రూ.10 వేలు జరిమాన విధించినట్లు ఆత్కూరు ఎస్ఐ పైడిబాబు తెలిపారు. ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ తనిఖీలో ఓ వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. ఆ వ్యక్తిని గన్నవరం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.